



# Voice of Jagadguru

advaitam paramanandam — an e-magazine on advaita



## Jagadguru Vani అనుగ్రహ భాషణం ANUGRAHA BHASHANAM

### అసాధ్యమైన దాని కోసం వెతకకండి, నష్టాన్ని చూసి ఏడవకండి

మనుషులలో వింత పాత్రలు ఉన్నాయి. కొందరు అసాధ్యమైన వాటి కోసం ఆశపడతారు, మరికొందరు పోగొట్టుకున్న వాటికోసం ఏడుస్తారు. ఈ రెండు రకాలు విపరీతాలే, కేవలం అజ్ఞానంతో కూడుకున్నవి.



సాధించలేని వస్తువు ఎన్నటికీ సాధించలేము, అది ఎంత తీవ్రమైన కోరికను కల్గి వున్నప్పటికీ పొందలేదనేది వాస్తవం. కాబట్టి అలాంటి కోరికలతో ప్రయోజనం ఏమిటి? ఉదాహరణకు, చంద్రకాంతి మనకు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇస్తుంది. అంత మాత్రము చేత, చంద్రుడిని మన ఇంటి ముంగిట వద్ద ఉంచాలని ఆశించడం సాధ్యమేనా? అదేవిధంగా, కోల్పోయిన వస్తువుల కోసం ఏడ్వడం వల్ల ఉపయోగం లేదు. కొంతమంది తమ సన్నిహితులు మరియు ప్రియమైన వారి మరణంతో చాలా విపరీతంగా దుఃఖిస్తారు.

మరి కొంతమంది వున్నారు, వారు ఇష్టపడే వస్తువులను కోల్పోయినప్పుడు చాలా బాధపడతారు. వాటిల్ని మరచిపోలేరు, పోగొట్టుకున్న వస్తువులను తిరిగి పొందలేరు. అటువంటి పరిస్థితులలో, వారికి కలిగిన నష్టం గురించి ఏడ్వడం అనేది అజ్ఞానం తప్ప మరొకటి కాదు. కొందరు వ్యక్తులు బాధపడుతున్నప్పుడు వారి సమతుల్యతను, నిగ్రహాన్ని కోల్పోయి, శాస్త్రాలను, భగవంతుడ్ని నిందిస్తారు, వారి ఉనికిని ప్రశ్నిస్తారు?


మన కర్మ ఫలముల యొక్క పర్యవసానములను మనం మాత్రమే భరించాలి, ఇతరులను నిందించకూడదు. అలా చేయడం అజ్ఞానం. ప్రతిదీ మన కర్మానుసారమే జరుగుచున్నది. అందువల్ల, అజ్ఞానానికి తావు ఇవ్వకుండా అందరూ తెలివిగా వ్యవహరించండి.

नाप्राप्यमभिवाञ्छन्ति नष्टं नेच्छन्ति शोचितुम् | आपत्स्वपि न मुह्यन्ति नराः पण्डितबुद्धयः || (విదుర నీతి)

నాప్రాప్యమభివాంఛంతి నష్టం నేచ్ఛంతి శోచితుం | ఆపత్స్వపి న ముహ్యంతి నరాః పండితబుద్ధయః ||

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**


We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji




# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita

## నమామి భగవత్పాదం CHAPTER 12. కాపాలికుని యొక్క అభ్యర్థన




తంత్ర శాస్త్రమును అనుసరించే ఒక కాపాలికుడు, బొందితో కైలాసమునకు చేరుటకు శివుని గురించి గొప్ప తపస్సు చేసెను. ఒక రాజు యొక్క తల లేక సర్వజ్ఞుడైన వ్యక్తి యొక్క తలను అగ్నిలో వేసి యాగము చేసినట్లయితే అతని కోరిక నెరవేరుతుందని శివుడు చెప్పెను.

కాపాలికుడు శంకరుని వద్దకు వచ్చి, తన కోరికను వివరించి, 'మీరు శరీరంపై మమకారం లేని మహా త్యాగి, మీవంటి వారు ఇతరుల మేలు కోసమే జీవిస్తారు. దధీచి వంటి మహర్షులు, శాశ్వతం కాని తమ భౌతిక శరీరాన్ని ఇతరులకు సంతోషంగా ఇచ్చారు. దయతో మీ శిరస్సును నాకు ఇవ్వండి' అని చెప్పి కాపాలికుడు నమస్కరించాడు. శరణాగతుల పట్ల దయగల శ్రీ శంకరులు 'సంతోషంగా నా తలను ఇస్తాను. ఈ శరీరం నశించేది. ఇది ఇతరుల మేలు కోసం నశిస్తే, అంతకంటే గొప్ప కీర్తి ఏముంటుంది? కానీ నా శిష్యులు దూరంగా ఉన్నప్పుడు, మీరు పూర్తి రహస్యంగా నా తలను తీసివేయాలి. నేను మీ కోసం ఒంటరి ప్రదేశంలో కూర్చుంటాను.' అని అన్నారు. ఆ ప్రకారంగానే కాపాలికుడు నిర్ణీత సమయంలో వచ్చాడు. శ్రీ శంకరులు తన శరీరాన్ని త్యాగం చేయడానికి సిద్ధంగా తీవ్ర ధ్యానంలో కూర్చున్నారు. మాధవ విద్యారణ్యులు ఈ సమయంలో ఆ మహర్షి ని గురించి అద్భుతమైన పద్యాలలో తెలియజేశారు.

**ఆసనమచక పరత తస సన శతష బధమతమ|తచనతతనస హషకర సమతధ త తర త శసరమ ..**

శ్రీ శంకరుడు తన ఇంద్రియాలను మనస్సులోకి, మనస్సును ఆత్మలోకి ఉపసంహరించుకున్నాడు. తన మెడ మరియు వీపు ఎముక స్థిరంగా, తన అరచేతులు మోకాళ్లపై వంగి, ముఖం ప్రశాంతంగా, కళ్ళు సగం తెరిచి, ముక్కు కొనపై ఉన్నట్లుగా స్థిరంగా, అతను పరమానంద స్థితిలో కూర్చున్నాడు, తన పరిసరాలను పూర్తిగా మరచిపోయాడు. కాపాలికుడు తన కత్తిని పైకి ఎత్తి ఆచార్యుడిని సమీపిస్తున్నప్పుడు, ధ్యాన సముద్రం లో నిమగ్నమై వున్న పద్మపాదుడి మనస్సులో ఈ మొత్తం కథ మెరిసింది. పద్మపాదుడి శరీరం మొత్తం మండుతున్న అగ్నిగుండంలా మారింది. అతను నరసింహ మంత్రంలో సిద్ధిని పొందియున్నాడు. నరసింహ స్వామి అతని వంటి మీదకు ఆవహించి, అతను ఉగ్ర స్వరూపుడు అయ్యాడు, ఆకాశంలో నుంచి దూకి, కిందకి వచ్చి, కాపాలికుడ్ని పట్టుకున్నాడు మరియు నరసింహుడు హిరణ్యకశిపుని చంపినట్లుగా, తన గోళ్ళతో కాపాలికుడి ఛాతీని చీల్చాడు. శబ్దం మరియు గందరగోళం విన్న ఇతర శిష్యులు ఆ ప్రదేశానికి పరుగెత్తారు, సమాధిలో ఉన్న ఆచార్యుడిని మరియు సమీపంలో పడి ఉన్న కాపాలిక శవాన్ని కనుగొన్నారు. పద్మపాద రూపంలో ఉన్న నరసింహ స్వామి అంశం ఇంకా గర్జిస్తూనే ఉండగా, శ్రీ శంకరులు సమాధి నుండి బయటకు వచ్చి తన ముందు బలీయమైన నరసింహుడిని చూశారు. శ్రీ శంకరులు నరసింహుడిని శాంతింపజేయడానికి స్తోత్రములు చేసినారు.

**తమ సరతసత హ రస తమ న నహరఽతఖలస|తమ తచన హదరఽనద తమ తచనతమహ పపద ..**

కాపాలికుడు భగవంతుని చేతిలో మరణించడం ద్వారా పునర్జన్మల నుండి విముక్తి పొందాడని శ్రీ శంకరులు పేర్కొన్నారు. ఆ విధంగా పద్మపాదుడు నరసింహ ఆవేశం నుంచి తన సాధారణ స్థితికి తీసుకురాబడ్డాడు. ఆ విధంగా శ్రీ శంకరులు మరోసారి పద్మపాదుని యొక్క కఠోర భక్తిని వెలుగులోకి తెచ్చారు మరియు పరోక్షంగా కాపాలికునికి మోక్ష మార్గం సుగమం చేశారు.

"Namami Bhagavatpadam' - **Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya**


Our mail ID : info@voiceofjagadguru.com

**||आत्मबोध:||** **||ātmabodha:||** తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

**नित्यशुद्धविमुक्तैकमखण्डानन्दमद्वयम् ।**

**सत्यं ज्ञानमनन्तं यत्परं ब्रह्माहमेव तत् ॥३६॥**

**నిత్యశుద్ధవిముక్తైకమఖండానందమద్వయం .**

**సత్యం జ్ఞానమనంతం యత్పరం బ్రహ్మాహమేవ తత్ ..36..**



సదా శుద్ధమైన, విముక్తమైన, అఖండమైన, ఆనందమైన, అద్వైతమైన, మార్పులేని-జ్ఞాన-అనంతమైన స్వభావం కలిగిన ఆ పర బ్రహ్మము ఏది కలదో అది నేనే అయివున్నాను.

**एवं निरन्तरकृता ब्रह्मैवास्मीति वासना ।**

**हरत्यविद्याविक्षेपान् रोगानिव रसायनम् ॥ ३७॥**

**ఏవం నిరంతరకృతా బ్రహ్మైవాస్మీతి వాసనా .**

**హరత్యవిద్యావిక్షేపాన్ రోగానివ రసాయనం 37..**

ఔషదం సేవించిన వ్యక్తికి రోగం హరించినట్లుగా, 'నేనే బ్రహ్మము' అన్న నిరంతర ధ్యానం అనే రసాయనం వలన అవిద్య, విక్షేపాది రోగములు నశిస్తాయి.

(SEPTEMBER 19, 2024 at Sringeri The annual Mahaganapati Vakyartha Vidwat Sabha that commenced on September 7, 2024, drew to a conclusion on Sep 19 at around 8:00 PM)

**विविक्तदेश आसीनो विरागो विजितेन्द्रियः ।**

**भावयेदेकमात्मानं तमनन्तमनन्यधीः ॥ ३८॥**

**వివిక్తదేశ ఆసీనో విరాగో విజితేంద్రియః .**

**భావయేదేకమాత్మానం తమనంతమనన్యధీః .. 38..**

ఏకాంత ప్రదేశంలో కూర్చుని, కోరికలను విడిచిపెట్టి, ఇంద్రియాలను నియంత్రిస్తూ, ఏకాగ్ర చిత్తంతో రెండవది లేని ఆత్మను ధ్యానించండి.

(Will continue....)

Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūtī   అపరోక్షానుభూతి

**तत्रैव च समाख्यातः स्वयंज्योतिर्हि पूरुषः ।**

**जडः परप्रकाश्योऽयं कथं स्याद्देहकः पुमान् ॥ ३७॥**

**తత్రైవ చ సమాఖ్యాతః స్వయంజ్యోతిర్హి పూరుషః .**

**జడః పరప్రకాశ్యోఽయం కథం స్యాద్దేహకః పుమాన్ .. 37..**

మళ్ళీ అక్కడే, అదే శ్రుతిలోనే స్పష్టంగా "పురుషుడు (ఆత్మ) స్వయం ప్రకాశుడు" అని చెప్పబడింది. కాబట్టి జడమైన (చేతనత్వం లేని) మరియు బాహ్య కారకముల ద్వారా ప్రకాశింపబడే ఈ శరీరం ఆత్మ ఎలా అవుతుంది?



January 22, 2024 (Pushya Shukla Dwadashi) As per the divine blessings and the instruction of Dakshinamnaya Sringeri Sri Sharada Peethadhishwara Jagadguru Shankaracharya Sri Sri Sri Bharati Tirtha Mahaswamiji and Jagadguru Sri Sri Sri Vidhushekhara Bharati Mahaswamiji, the following events are scheduled to take place in Sringeri on the auspicious occasion of the Praana Pratishtha of the Murti of Bhagavan Sri Ramachandra at Sri Rama Janmabhoomi Kshetram, Ayodhya.

**प्रोक्तोऽपि कर्मकाण्डेन ह्यात्मा देहाद्विलक्षणः ।**

**नित्यश्च तत्फलं भुङ्क्ते देहपातादनन्तरम् ॥ ३८॥**

**ప్రోక్తోఽపి కర్మకాండేన హ్యాత్మా దేహాద్విలక్షణః .**


**నిత్యశ్చ తత్ఫలం భుంక్తే దేహపాతాదనంతరం .. 38..**

కర్మకాండ కూడా ఆత్మ శరీరము కన్నా వేరని మరియు శాశ్వతమైనదని ప్రకటిస్తుంది, ఎందుకంటే ఆత్మ  శరీరం పడిపోయిన తర్వాత కూడా నిలిచి ఉంటుంది కాబట్టి మరియు కర్మల ఫలాలను అనుభవిస్తోంది.

(Will Continue…)

Our mail ID : info@voiceofjagadguru.com

## శ్రీ గురు స్తోత్రం (గురు వందనం) – Sri Guru Stotram




चैतन्यश्शाश्वतश्शान्तः व्योमातीतो निरञ्जनः ।

बिन्दुनादकलातीतः तस्मै श्रीगुरवे नमः ॥ ७॥

చైతన్యః శాశ్వతఃశాంతో వ్యోమాతీతో నిరంజనః |
బిందునాద కలాతీతః తస్మై శ్రీగురవే నమః || 7 ||

చైతన్య స్వరూపుడు, మార్పులేనివాడు (కాలాతీతుడు), శాంత స్వభావుడు, ప్రదేశాతీతుడు, స్వచ్ఛమైనవాడు (ఇష్టాయిష్టాలు లేనివాడు), వ్యక్త మరియు అవ్యక్తాలకు అతీతుడైన (నాద, బిందువులు మొదలైనవి) గురువుకు వందనాలు.

ज्ञानशक्तिसमारूढः तत्त्वमालाविभूषितः ।

भुक्तिमुक्तिप्रदाता च तस्मै श्रीगुरवे नमः ॥ ८॥

జ్ఞానశక్తిసమారూఢః తత్త్వమాలావిభూషితః |
భుక్తిముక్తిప్రదాతా చ తస్మై శ్రీగురవే నమః || 8 ||

స్వ స్వరూపమైన జ్ఞానంలో స్థిరంగా ఉండి, సత్యమనే పూ దండతో  అలంకరించబడి, మోక్షానందాన్ని ప్రసాదించే గురువుకు వందనాలు.

अनेकजन्मसम्प्राप्तकर्मबन्धविदाहिने ।

आत्मज्ञानप्रदानेन तस्मै श्रीगुरवे नमः ॥ ९॥

అనేకజన్మసంప్రాప్త కర్మబంధవిదాహినే |
ఆత్మజ్ఞానప్రదానేన తస్మై శ్రీగురవే నమః || 9 ||

అసంఖ్యాకమైన జన్మల కర్మల ద్వారా ఏర్పడిన బంధాన్ని ఆత్మజ్ఞానంతో దహించివేసే గురువుకు వందనాలు.

(తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)

Our mail ID : info@voiceofjagadguru.com

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source:** "Memorable Moments with a Great Saint".

జగద్గురువులు శ్రీ శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారి ఆశీస్సులతో ......



ఒక భక్తుడు శృంగేరిని సందర్శించి, శ్రీ మహా గురువులను మంత్రం ఉపదేశించమని వారి పాదములను బట్టి ప్రార్థించారు. పరమ పూజనీయులు అంగీకరించి, ఉపదేశ దీక్ష కోసం ఒక నిర్దిష్టమైన తేదీని నిర్ణయించినారు. భక్తుడు చాలా ఆనందంగా ఉన్నాడు, దీక్ష స్వీకరించినప్పటి మరుసటి రోజు నుండి మంత్రాన్ని పెద్ద సంఖ్యలో జపించడానికి తగు ప్రణాళికలను రూపొందించడంలో నిమగ్నమైనాడు.

ఏదేమైనా, చెప్పిన తేదీన, మంత్రం కోసం భక్తుడు జగద్గురువులను సంప్రదించినప్పుడు, ఆచార్యాల వారు "సరే, మీరు వెంటనే మీ స్వస్థలానికి బయలుదేరండి" అని అన్నారు. ఇక వేరే మార్గం లేక, భక్తుడు గందరగోళం మధ్య వెంటనే శృంగేరిని విడిచిపెట్టి స్వగ్రామమునకు బయలుదేరినాడు.

అతను తన స్వస్థలానికి చేరుకున్న తక్షణమే తన దగ్గరి బంధువు చనిపోయాడనే వార్త అతనికి వచ్చి చేరింది. శాస్త్రముల ప్రకారం, భక్తుడు అపవిత్రుడయ్యాడు మరియు వరుసగా పది రోజులు తన రోజువారీ ఆరాధనను కూడా చేయకూడదు. తదనంతరం, భక్తుడు శృంగేరి ని సందర్శించినప్పుడు, ఆచార్య అతనిని చూసి నవ్వి, "ఆ రోజు నేను మీకు ఎందుకు దీక్ష ప్రారంభించలేదో ఇప్పుడు మీకు అర్థమైందా? ఆ రోజున నేను మీకు మంత్రోపదేశం చేసివుండి వుంటే మీరు దీక్ష చేసిన మరుసటి రోజునే మీరు మంత్రాన్ని జపించలేరు. ద్వితీయ విఘ్నం జరిగి వుండేది. అది మిమ్ములను గొప్ప మానసిక నిరాశకు గురిచేసి వుండేది." మరుసటి రోజు భక్తునికి మంత్ర దీక్ష చక్కగా ఉపదేశించబడినది గురువుల అనుగ్రహముతో. శ్రీ గురుభ్యో నమః ...

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.

(తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)

Our mail ID : info@voiceofjagadguru.com

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringerī |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>—-------------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>—-----------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>—-------------------------------------------------------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |

Our mail ID : info@voiceofjagadguru.com